


19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

ఆదివారం 4 జనవరి 2026 పేజీలు 10


### కలుషిత నీటిపై రోబో నిఘా..

# జలమండలి భారీ ప్రక్షాళన

- కలుషిత నీటి ఫిర్యాదులను తగ్గించడానికి ప్రత్యేక కార్యాచరణ
- రెండేళ్ల ఎంసీసీ ఫిర్యాదులపై విశ్లేషణ..
- రెండు నెలల్లో పాత పైపు లైన్ల మార్పు
- సమీక్షాసమావేశం నిర్వహించిన ఎండీ అశోక్ రెడ్డి..








హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):కలుషిత నీరు సరఫరాతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జలమండలి వాటర్ పొల్యూషన్ ఫ్రీ సిటీగా తీర్చి దిద్దడానికి ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ను సిద్ధం చేసింది. కలుషిత నీరు ఫిర్యాదులను జీరోకు తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యలపై ఎండీ అశోక్ రెడ్డి సంబంధిత అధికారులతో శనివారం ఖైరతాబాద్ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ.. వివిధ కారణాలతో ప్రతినిత్యం కలుషిత నీరు ఫిర్యాదులు నమోదు అవుతాయని, వెంటనే అధికారులు స్పందించి.. ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. అయితే, ఎం సీ సీ కి అందే కలుషిత నీరు ఫిర్యాదులు ఏయే ప్రాంతాల నుంచి అధిక ఫిర్యాదులు వచ్చాయో, తరచూ నమోదవుతున్న ఫిర్యాదుల ప్రాంతాల వివరాలను సేకరించి సమస్య మూలాలను విశ్లేషించాలని అధికారులను ఆదేశించారు.అలాగే.. డివిజన్ వారీగా కాలం చెల్లిన పైపు లైన్ల వివరాలు, కలుషిత నీరు నమోదయ్యే ఫిర్యాదుల ఆధారంగా, ఒకటి కంటే ఎక్కువ సార్లు ఫిర్యాదులు

మిగతా 2లో

# ఘనంగా సావిత్రీ పూలే జయంతి వేడుకలు

## భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే

- జయంతి వేడుకలలో పాల్గొన్న ప్రముఖులు
- సావిత్రీబాయి పూలే విగ్రహాల ఆవిష్కరణ




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ : భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, గొప్ప సమాజ సంస్కర్త సావిత్రీబాయి పూలే అని ఆమె జీవితం ఎందరో మహిళలకు స్ఫూర్తిదాయకమని పశుసంవర్ధక క్రీడా శాఖ మంత్రి వాటికి శ్రీహరి అన్నారు. సావిత్రిబాయి 195వ జయంతి ఉత్సవాలు సావిత్రిబాయి పూలే ఫౌండేషన్, సావిత్రిబాయి ఉమెన్ వెల్ఫేర్ సొసైటీ , సావిత్రిబాయి మహిళా సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి వాటికి శ్రీహరి పాల్గొని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ , మాజీ రాజ్యసభ సభ్యుడు వి. హనుమంత రావుతో కలిసి సావిత్రి భాయి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి వాటికి శ్రీహరి మాట్లాడుతూ.. తన భర్త ప్రోత్సాహంతో చదువుకుని, భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా గుర్తింపు పొందారని తెలిపారు . సావిత్రిబాయి పూలే ఆలోచన విధానాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ట్యాంక్ బండ్ పై పూలే విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు . మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. అణగారిన వర్గాల హక్కుల కోసం అంటరానితనానికి వ్యతిరేకంగా నిరంతరం పోరాటం చేశారని పేర్కొన్నారు. సావిత్రిబాయిని మహిళలు స్ఫూర్తిగా తీసుకొని ఆమె ఆశలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. వి .హనుమంత రావు మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలే జయంతి రోజూ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ప్రకటించడం స్వాగతిస్తున్నానని తెలిపారు. సావిత్రిబాయి మహిళలకు ఆదర్శమన్నారు. అంబర్ పేట్ లో జ్యోతిరావు పూలే ఆడిటోరియం నిర్మించాలని కోరారు. ప్రతి జిల్లాలలో సావిత్రిబాయి పూలే ప్రతిభా పాటవా పోటీలతో పాటు విగ్రహాలను ఏర్పాటు చేయాలన్నారు. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ.. మహిళా సాధికారతే సావిత్రిబాయి పూలే జన్మదినమన్నారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించారని పేర్కొన్నారు. మహిళా సంఘాలకు అండగా నిలబడి తక్కువ వడ్డీలకు రుణాలు అందించాలన్నారు.

మిగతా 2లో

# స్కానింగ్ కేంద్రాలను తనిఖీ చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ జి. జితేందర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జిల్లాలో రిజిస్ట్రేషన్ చేసుకున్న స్కానింగ్ కేంద్రాలను సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్స్ తప్పనిసరిగ్గా తనిఖీ చేయాలని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ జి. జితేందర్‌రెడ్డి సూచించారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలోఆయన జిల్లా వైద్యాధికారి డా.వెంకటి తోకల్సి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ డెకాయ్ ఆపరేషన్ ఆక స్మికంగా ప్రతినెల చేయాలని ,లింగ నిష్పత్తిని పెంచడానికి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. పి.సి. అండ్ పిఎన్డీటి చట్టం,ఎం.టి.పి. క్లినికల్ ఏస్టాబ్లిష్ యాక్ట్ ,సరోగసి యాక్ట్‌పైన రేడియోలా జిస్టర్లకు,గైనకాలజిస్ట్‌ల కు,మెడికల్ డైరెక్టర్స్‌లకు శిక్షణ కార్యక్రమంను ఫిబ్రవరి,15వ తేదిలోపు నాలుగు ప్రదేశాల్లో నిర్వహించి అందరికి తగిన శిక్షణ ఇవ్వాలన్నారు.జిల్లాలో రిజిస్ట్రేషన్ అయిన ప్రతి ఒక్క హాస్పిటల్స్‌ను,స్కానింగ్ కేంద్రాలను సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ క్రమం తప్పకుండా తనిఖీచేసి తనిఖీలో ఏదైనా చట్టానికి వ్యతిరేకంగా నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డి.సి.పి. మనోహర్,అడిషనల్ డి.ఎం.హెచ్.ఓ.డా. జయశ్రీ,వందన ఎన్జీవో యాక్షన్ ఏయిడ్,జిల్లా మాస్ మీడియా అధికారి రాములు తదితరులు పాల్గొన్నారు.

## సఫిల్ గూడ మినీట్యాంక్ బండ్ సుందరీకరణ పనులు ప్రారంభించిన కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని సఫిల్ గూడ మినీట్యాంక్ బండ్ వెనుక గేటు వద్ద రూ 50 లక్షల అంచ నా వ్యయంతో (కార్పొరేటర్ స్పెషల్ బడ్జెట్) నూతనంగా చేపట్టనున్న సుందరీకరణ పను లను శనివారం కార్పొరేటర్ శ్రవణ్ ప్రారంభిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ చెరువు సుందరీకరణకు తన శాయశక్తులా కృషి చేస్తున్నన్నారు. సీనియర్ సిటిజన్స్ కు మెట్లు దిగి ఎక్కడానికి ఇబ్బందికరంగా మార డంతో స్టీల్ బ్రిడ్జిని కట్టనున్నారని తెలిపారు. ఈ చెరువులో చెత్త, పాత దేవుడు ఫోటోలు, పూజ సామాన్లు తదితర వస్తువులు పడడం వల్ల ఇది పాడైపోతుందని, దీని నివారణకు గోడ కట్టామని ప్రజలు బాధ్యతగా వ్యవహ రించి చెరువులో చెత్త వేయకుండా వ్యవహ రించాలని ఆయన కోరారు. దాదాపు రెండు కోట్ల రూపాయలతో బేబీ పాయింట్ ఆధునీ కరణ పనులు చేపట్టానని, టాయిలెట్స్ నిర్వ హణను జిహెచ్ఎంసికి కేటాయించే విధంగా హెచ్ఎండిఏతో సమన్వయం చేసుకుంటు న్నామని తెలిపారు. దాదాపు 60 కోట్ల రూపా యలతో చెరువును పూర్తిస్థాయిలో పునరు ద్ధీకరించడానికి డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ హెచ్ఎండిఏ ద్వారా సిద్ధమై నీటి పారుదల శాఖ క్లియరెన్స్ వచ్చిందని కార్పొ రేటర్ చెప్పారు. త్వరలో హెచ్ఎండిఏ కమిషనర్ ద్వారా ప్రభుత్వానికి ఫైల్ వెళుతుందని తెలి పారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ నవీన్, వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్,రామకృష్ణ, శేఖర్,దుర్గాప్రసాద్, శేఖర్, రాజీవ్ దీక్షిత్, శాస్త్రి, థామస్, పవన్, సంతోష్, మురళి, మాధవ్ యాదవ్ పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గ దేవి ఆలయంలో మూల మంత్ర హోమం కార్యక్రమం

### హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్న సర్వే సత్యనారాయణ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం ప్రశాంత్‌నగర్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా మూల మంత్ర హోమం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మాజీ మంత్రి, మాల్కాజ్‌గిరి మాజీ పార్లమెంట్ సభ్యులు సర్వే సత్యనారాయణ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు సంరెడ్డి భుజంగరెడ్డి, ప్రధాన కార్యదర్శి పిన్నింటి పద్మారెడ్డి, కోశాధికారి కొండ వీరేశలింగం, గౌరవ అధ్యక్షులు బూడిద యుగందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బాదం జగదీశ్వర్, సలహాదారులు లక్కరాజు ప్రశాంత్‌కుమార్, కార్యవర్గ సభ్యులు గండెం శ్రీ రామచంద్రమూర్తి, కందికొండ కిరణ్‌కుమార్, భక్తులు పాల్గొన్నారు.

## బ్రహ్మం చౌదరి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న గద్దె విజయ్‌నేత, దేవినేని చక్రి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఆంధ్రప్రదేశ్ కమ్మ సంక్షేమ సంఘం, అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్‌గా నియమితులైన నాదేండ్ల బ్రహ్మంచౌదరి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కంటెస్టెడ్ కార్పోరేటర్ గద్దె విజయ్‌నేత, దేశం నాయకులు దేవినేని చక్రిలు పాల్గొన్నారు. హైదరాబాద్ నుంచి తాడేపల్లి కి బయలు దేరిన వీరు బ్రహ్మం చౌదరిని కలిసి శుభాకాంక్షలు తెలుపుతు గజమాలతో సత్కరించారు. తెలుగుదేశం పార్టీలో సుశిక్షితులైన కార్యకర్తలకు న్యాయం జరుగుతుందనడానికి ఇది నిదర్శనమని ఈ సందర్భంగా గద్దె విజయ్‌నేత అన్నారు. కార్యక్రమంలో ఆర్.కె. రామక్రిష్ణ, సుధాకర్, ప్రవీణ్, శివ, సాయి తదితరులు పాల్గొన్నారు.

## కలుషిత నీటిపై రోబో నిఘా.. జలమండలి భారీ ప్రక్షాళన

**మొదటి పేజి తరువాయి :**
అందే ప్రాంతాల్లో పైపు లైన్ల వివరాలను సేకరించాలని చెప్పారు. ఆ ప్రాంతాల్లో పైపు లైన్ల పటిష్టతను అంచనా వేసి మార్చడానికి ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. వీటితోపాటు, కాలం చెల్లిన పైపు లైన్ల స్థానంలో కొత్త పైపు లైన్ల నిర్మాణం చేయడానికి ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పనులు పూర్తి చేయడానికి సరైన కార్యాచరణ వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. రానున్న రెండు నెలల్లో పైప్ లైన్ పునర్నిర్మాణ పనులు పూర్తి చేయడానికి సిద్ధం కావాలని అధికారులను కోరారు. దానికి సంబంచిన కొత్త పైప్ లైన్ నిర్మాణ పనుల అంచనాలు వెంటనే సమర్పించి ఆమోదం పొందాలని సూచించారు. ఇప్పటికే కలుషిత నీరు కనిపెట్టేందుకు.. జలమండలి ఇప్పటికే కలుషిత నీరు, లీకేజీలు అరికట్టడానికి జలమండలి రోబోటిక్ టెక్నాలజీతో పనిచేసే పొల్యూషన్స్ ఐడెంటిఫికేషన్ మెషిన్ అనే యంత్రాన్ని అందుబాటులోకి తీసుకొచ్చిందని ఈ సందర్భంగా ఎండీ వివరించారు. దీన్ని పైప్ ఇన్ స్పెక్షన్ కెమెరా సిస్టం అని కూడా అంటారని దీని ద్వారా కలుషిత నీటి సరఫరా, లీకేజీలను త్వరగా గుర్తించి సమస్యలను పరిష్కరిస్తామని అని చెప్పారు.

## తెలంగాణ తహసిల్దార్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా డైరీ-క్యాలండర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ తహసిల్దార్ అసోసియేషన్ (టిజిటిఏ)హైదరాబాద్ జిల్లా నూతన సంవత్సర డైరీ,క్యాలండర్‌ను శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ప్రత్యేకంగా డి.ఆర్.ఓ. ఈ.వెంకటాచారి,ఆర్డీవో కె. రామకృష్ణ,అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎం. ప్రేమ్‌కుమార్,కార్యదర్శి బాల శంకర్,కోశాధికారి మహ్మద్ నయీముద్దీన్,అసోసియేట్ ప్రెసిడెంట్ వెంకట్రామ్‌రెడ్డి, జిల్లా కార్యవర్గం సభ్యులతోకల్సి లాంఛ నంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో రెవెన్యూ అధికారులు మరింత మెరుగైన సేవలు అందించాలన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు,కార్యదర్శిల తరపున జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేకంగా పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్‌లోని వివిధ విభాగాల పర్యవేక్షకులు,తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన ధనుర్మాస ఉత్సవాలు





రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 3 : సంస్కార భారతి, సంచలన స్కూల్ ఆఫ్ డ్యాన్స్ సంయుక్త ఆధ్వర్యంలో గాయత్రి స్కూల్ ఆఫ్ కూచిపూడి డ్యాన్స్ నిర్వహణలో హంపి థియేటర్ నిర్వహిస్తున్న ధనుర్మాసోత్సవ వేడుకలు ఘనంగా ముగిసాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ కేకేవీ శర్మ, సంస్కార భారతి సంస్కార భారతి వర్కింగ్ ప్రెసిడెంట్ సంకెపల్లి సుధాకర్ శర్మ, సంచలన స్కూల్ ఆఫ్ డ్యాన్స్ అధ్యక్షురాలు పద్మ కళ్యాణ్, మాడభూషిణి రమణి సిద్ధి, భారతి సంగీత నృత్య నికేతన్ డైరెక్టర్ రోజ ప్రియదర్శి, బిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు సంకెపల్లి సుమలత శర్మతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంచలన స్కూల్ ఆఫ్ డాన్స్ వ్యవస్థాపకురాలు పద్మా కళ్యాణ్ ఆధ్వర్యంలో ధనుర్మాసంలో వారం రోజుల పాటు సంగీత, సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ధనుర్మాసం విశిష్టతను పిల్లలకు తెలియజేయడం గొప్ప విషయమన్నారు. సభకు ముందు సంచలన స్కూల్ ఆఫ్ డాన్స్ పద్మ కళ్యాణ్ శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు , జ్ఞానద కల్చరల్ ట్రస్ట్ ఫౌండర్ పి. హిమబిందు శిష్య బృందం సంగీత కచేరీ ఆకట్టుకున్నాయి.

## ఘనంగా సావిత్రీ పూలే జయంతి వేడుకలు



**మొదటి పేజి తరువాయి :**పార్లమెంటు సభ్యుడు ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.. వ్యవసాయ మార్కెట్లు చేయలేని పనులు మహిళలు చేస్తున్నారని తెలిపారు. రాబోవు రోజులలో చట్ట సభలలో 33 శాతం ప్రజా ప్రతినిధులుగా ఉంటారని వివరించారు. బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు , రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ.. చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల కార్యదర్శి ఐఏఎస్ సైదులు, సంస్థ అధ్యక్షురాలు మణి మంజరి సగర, బెల్లం మాధవి, సన్మానిస్తున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, బీసీ నాయకులు కుల్కచర్ల శ్రీనివాస్ , విక్రమ్ గౌడ్, మీనా గోపి తదితరులు పాల్గొన్నారు.

## పార్కు, ఓపెన్ జిమ్‌ను పరిశీలించిన కార్పొరేటర్



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్ పరిధిలోని ఉషోదయ కాల నీలో ఉన్న పార్క్, ఓపెన్ జిమ్ ను స్థానిక కార్పొరేటర్ పల్లెం నవజీవన్ రెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పార్కును కాలనీవాసు సద్వినియోగం చేసుకోవాలని, పరిసరా లను పరిశుభ్రంగా ఉంచుకో వాలని సూచించారు. కార్యక్రమంలో కాలనీ అధ్య క్షుడు నరసిం హారెడ్డి, బిజెపి నాయ కు ఎర్ర శ్రీకాంత్, శానిటేషన్ సూపర్వైజర్ నాగేష్ యాదవ్, కాలనీ వాసు తదితరు పాల్గొన్నారు.



## భారతీయ చిరుధాన్యాల పరిశోధనా సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్న హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్






హైదరాబాద్, : పోషకాల భద్రతను బలోపేతం చేయడం, స్థిరమైన ఆహార వ్యవస్థలను ప్రోత్సహించడమే లక్ష్యంగా హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ భారతీయ చిరుధాన్యాల పరిశోధనా సంస్థ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ సహకారం ద్వారా పరిజ్ఞానం బదిలీ, వంటకాల అభివృద్ధి, శిక్షణా కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాల ద్వారా చిరుధాన్యాల (మిల్లెట్స్) ఆధారిత ఆహార కార్యక్రమాలను విస్తృతంగా ప్రోత్సహించనున్నారు.పెద్ద ఎత్తున ఆహార సేవలు, సంక్షేమ కార్యక్రమాల్లో హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ కు ఉన్న విశేష అనుభవం, చిరుధాన్యాల పరిశోధన, పోషకాహారం, విలువ జోడింపులో కు ఉన్న నైపుణ్యం కలిసివచ్చి ఆరోగ్యకరమైన, స్థిరమైన ఆహార అలవాట్లకు మార్గం సుగమం చేయనుంది.ప్రస్తుతం తెలంగాణలో 'ఇందిరమ్మ కాంటీన్లు', 'భోజనామృత', ఆంధ్రప్రదేశ్‌లో 'అన్న కాంటీన్లు' వంటి రాష్ట్ర ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ ప్రజా భోజన పథకాల అమలులో భాగస్వామిగా ఉంది. ఈ కార్యక్రమాల ద్వారా ప్రతిరోజూ సుమారు 2.5 లక్షల మందికి భోజనం అందిస్తోంది.

**సంతకాల కార్యక్రమం ముఖ్యాంశాలు ? సహకార లక్ష్యాలు :** ఈ అవగాహన ఒప్పందం సంతకాల కార్యక్రమం హైదరాబాద్, కోకాపేట్‌లోని హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ప్రాంగణంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ అధ్యక్షులు, అక్షయపాత్ర ఫౌండేషన్ (తెలంగాణ ? ఆంధ్రప్రదేశ్) ప్రాంతీయ అధ్యక్షులు శ్రీమాన్ సత్యగౌర చంద్రదాస ప్రభూజీ, ఎం.టెక్ ( మద్రాస్) అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డా. సి. తారా సత్యవతి, డైరెక్టర్, ఐసీఏఆర్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ హైదరాబాద్ హాజరు కావడం విశేషంగా నిలిచింది. అలాగే హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ సీఈఓ శ్రీమాన్ కౌంతేయ దాస ప్రభూజీతో పాటు భారతీయ చిరుధాన్యాల పరిశోధనా సంస్థ , హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ అధికార ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ అవగాహన ఒప్పందం ప్రకారం రెండు సంస్థలు క్రింది అంశాలతో కలిసి పనిచేయనున్నాయి .పెద్ద ఎత్తున వంటశాలలకు అనుకూలమైన చిరుధాన్యాల ఆధారిత వంటకాల అభివృద్ధి, వాటి ప్రమాణీకరణ,చిరుధాన్యాల ప్రాసెసింగ్, పోషక విలువలు, విలువ జోడింపు అంశాలపై పరిజ్ఞానం బదిలీ వంటశాల సిబ్బంది మరియు లబ్ధిదారులకు శిక్షణ, అవగాహన కార్యక్రమాలు,పోషకాహారపరంగా సమృద్ధిగా, వాతావరణ మార్పులకు అనుకూలంగా, స్థిరమైన ఆహారంగా చిరుధాన్యాల ప్రోత్సాహం.ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీమాన్ సత్యగౌర చంద్రదాస ప్రభూజీ మాట్లాడుతూ "చిరుధాన్యాల ఆధారిత పోషకాహారాన్ని ప్రోత్సహించడంలో కలిసి పనిచేయడం మాకు ఎంతో ఆనందంగా ఉంది. చిరుధాన్యాలు భారతీయ సంప్రదాయ ఆహార సంస్కృతిలో కీలక భాగమే కాకుండా, ఆరోగ్యం, స్థిరత్వం, ఆహార భద్రత వంటి నేటి సవాళ్లను ఎదుర్కోవడానికి అత్యంత అవసరం. ఈ సహకారం ద్వారా మా ఆహార కార్యక్రమాల్లో చిరుధాన్యాలను వినూత్నంగా సమ్మిళితం చేసి సమాజానికి మరింత మేలు చేకూర్చగలమని విశ్వసిస్తున్నాము" అని తెలిపారు.డా. సి. తారా సత్యవతి గారు, డైరెక్టర్, ఐసీఏఆర్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ ఐఐఎంఆర్ హైదరాబాద్ మాట్లాడుతూ హరేకృష్ణ మూవ్‌మెంట్ ఛారిటబుల్ ఫౌండేషన్ తో సహకారం మిల్లెట్ పరిశోధనను విస్తృత స్థాయి సామాజిక ప్రయోజనాలుగా మార్చే దిశగా సమయోచితమైన, అర్థవంతమైన అడుగుగా నిలుస్తుందని డా. (శ్రీమతి) సి. తారా సత్యవతి గారు పేర్కొన్నారు. మిల్లెట్ ఆధారిత సాంకేతికతలు, పోషకాహార పరిశోధన, విలువ జోడించిన ఉత్పత్తుల అభివృద్ధిలో ఐసీఏఆర్‌ఐఐఎంఆర్ ముందంజలో ఉందని ఆమె తెలిపారు. ఈ భాగస్వామ్యం ప్రజా ఆహార సరఫరా, సంక్షేమ కార్యక్రమాల ద్వారా మిల్లెట్లను ప్రజాదరణ పొందే ఆహారంగా తీర్చిదిద్దడం కోసం సమర్థ వేదికగా పనిచేస్తుందన్నారు. ప్రతిరోజూ లక్షలాది మంది లబ్ధిదారులకు పోషకాహార భోజనాలను అందించడంలో హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ కు ఉన్న విస్తృత అనుభవం, అలాగే మిల్లెట్ల ఉత్పత్తి, సంరక్షణ, విలువ జోడింపు, విలువ శ్రేణి అభివృద్ధిలో ఐసీఏఆర్‌ఐఐఎంఆర్‌కు ఉన్న శాస్త్రీయ నైపుణ్యం కలిసి ఆహార వైవిధ్యం, పోషక భద్రత, సుస్థిర ఆహార వ్యవస్థల మెరుగుదలకు గణనీయంగా దోహదపడతాయని ఆమె అన్నారు. ఈ అవగాహన ఒప్పందం ద్వారా మిల్లెట్ పండించే రైతులను హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ వంటి పెద్ద స్థాయి సమర్పిత వంటశాలలతో అనుసంధానం చేయడం సాధ్యమవుతుందని, తద్వారా రైతుల నుంచే నాణ్యమైన ముడిసరకులు నేరుగా అందడంతో పాటు వారి ఆదాయం కూడా పెరుగుతుందని డా. తారా సత్యవతి వివరించారు. ప్రతి వ్యక్తి ఆహారపు పళ్లెంలో మిల్లెట్లు ఉండేలా చేయాలనే లక్ష్యం దిశగా ఇది ఒక కీలక ముందడుగు అని ఆమె స్పష్టం చేశారు.ఈ అవగాహన ఒప్పందం పోషణ, స్థిరత్వం, సామాజిక సంక్షేమం పట్ల రెండు సంస్థల సంయుక్త నిబద్ధతకు నిదర్శనం. అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం ఆలోచనలను పరిశోధన, విధానాల స్థాయి నుండి సామాజిక స్థాయికి తీసుకెళ్లే దిశగా ఈ సహకారం కీలక పాత్ర పోషించనుంది.హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఒక లాభాపేక్ష లేని సంస్థ. పెద్ద ఎత్తున ఆహార సేవలు, సామాజిక సంక్షేమ కార్యక్రమాల ద్వారా ఆకలి, పోషకాహార లోపం, సామాజిక అసమానతలను తగ్గించేందుకు దేశవ్యాప్తంగా సేవలందిస్తోంది.భారతీయ చిరుధాన్యాల పరిశోధనా సంస్థ భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి ఆధ్వర్యంలోని ప్రముఖ జాతీయ సంస్థ. చిరుధాన్యాల పరిశోధన, అభివృద్ధి, ప్రచారంలో కీలక పాత్ర పోషిస్తూ, జాతీయ ఆహార, పోషక భద్రత లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తోంది.

## తప్పిపోయిన పిల్లల గుర్తింపు, రక్షణే లక్ష్యం : డీసీపీ సృజన కరణం

### ఆపరేషన్ స్మైల్ సమీక్షా సమావేశం




గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో జనవరి 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నిర్వహించిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమానికి సంబంధించి సమీక్ష సమావేశాన్ని నిర్వహించినట్లు విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కరణం తెలిపారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ఆపరేషన్ స్మైల్ ముఖ్య ఉద్దేశ్యం తప్పిపోయిన చిన్నారులను గుర్తించడం, భిక్షాటన, చెత్త సేకరణ, బాల కార్మికులు, బాలల అక్రమ రవాణా, వెట్టి చాకిరీ లో చిక్కుకున్న పిల్లలను గుర్తించి రక్షించడం అని తెలిపారు. రక్షించబడిన పిల్లలకు వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో పునరావాసం కల్పించనున్నట్లు పేర్కొన్నారు.ఈ ఆపరేషన్ కోసం 12 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు డీసీపీ వెల్లడించారు. ప్రతి బృందంలో ఒక సబ్-ఇన్‌స్పెక్టర్‌తో పాటు నలుగురు పోలీస్ కానిస్టేబుళ్లు ఉంటారని, వారిలో ఒకరు మహిళా పోలీస్ కానిస్టేబుల్‌గా ఉంటారని తెలిపారు. తప్పిపోయిన పిల్లలు, వీధి బాలలు గుర్తించి వారి తల్లిదండ్రులతో కలిపేందుకు "దర్పణ్ యాప్" ఫేషియల్ రికగ్నిషన్ సాఫ్ట్‌వేర్ అప్లికేషన్ను వినియోగించనున్నట్లు వివరించారు.ఈ సమీక్ష సమావేశంలో విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కరణం,ఏసీపీ ఎస్. కృష్ణ ప్రసాద్,రంగారెడ్డి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ కె. నరేందర్ రెడ్డి,మేడ్చల్ జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ రాజా రెడ్డి, రంగారెడ్డి జిల్లా బాల రక్ష భవన్ సహ సమన్వయకర్త తిరుమలాదేవి,అసోసియేషన్ ఫర్ వాలంటరీ యాక్షన్ రాష్ట్ర సమన్వయకర్త వెంకటేశ్వర్లు,రంగారెడ్డి జిల్లా సహాయ కార్మిక కమిషనర్ సత్యనారాయణ,మేడ్చల్ జిల్లా సహాయ కార్మిక కమిషనర్ లక్ష్మీపతి,రంగారెడ్డి జిల్లా ఆరోగ్య అధికారి అంబిక,రంగారెడ్డి జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్,సంగారెడ్డి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు కె. విష్ణుమూర్తి,యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్‌స్పెక్టర్ పి.యాదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన






మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ బస్ డిపో1లో బుధవారం రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ మేడ్చల్ ట్రాఫిక్ రంజన్ రతన్ కుమార్, ఏడీసీపీ వీరన్న, ఏసీపీ కూకట్‌పల్లి ట్రాఫిక్‌తో పాటు ఆర్టీసీ, ఆర్టీఓ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మియాపూర్ ఆర్టీసీ డిపోకు చెందిన డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తూ, వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై సూచనలు చేశారు. ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని అధికారులు తెలిపారు.

## సమసమాజ స్థాపనకు పోరాడిన ధీశాలి



అమీర్ పేట,మేజర్ న్యూస్:సమసమాజ స్థాపనే ధ్యేయంగా జీవితాంతం పోరాడిన ధీశాలి సావిత్రి బాయి పూలే అని బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి.. బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యుడు సరాఫ్ సంతోష్ అన్నారు. శనివారం సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలను వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కమిషన్ మాజీ సభ్యుడు సర్దార్ సురేందర్ సింగ్ తో కలిసి మాట్లాడారు. స్త్రీ విద్య కోసం ఎనలేని కృషి చేశారన్నారు. తొలి బాలికల పాఠశాలను పూణెలో ఏర్పాటు చేసిన ఘనత ఆమెకు దక్కుతుందన్నారు. దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా చరిత్రకెక్కారని పేర్కొన్నారు. సంఘ సంస్కర్తగా, స్త్రీ అభ్యుదయవాదిగా సమాజ సంక్షేమానికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సావిత్రి బాయి పూలే జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్‌జివోస్ జిల్లా కార్యాలయంలో ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు




అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః టిఎన్‌జివోస్ హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో శనివారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో టిఎన్‌జివోస్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం. హుస్సేనీ (ముజీబ్),అసోసియేట్ ప్రెసిడెంట్ కస్తూరి వెంకట్‌లు ముఖ్య అతిథిగా విచ్చేసి, సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే కేవలం ఒక ఉపాధ్యాయురాలు మాత్రమే కాదని, ఆమె అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీకఅని వారు శ్లాఘించారు. సమాజంలో మహిళా విద్యకు పునాదులు వేయడంవల్లనే నేడు అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని,ఉద్యోగ రంగంలోకూడా మహిళా ప్రాతినిధ్యం పెరిగిపోవడంలో ఆమె పాత్ర ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు విక్రమ్‌కుమార్,కె.శ్రీనివాస్, వరదరాజు,సభ్యులు ఏ.వి.శ్రీధర్,శంకర్,వి.శ్రీనివాస్‌తోపాటు వివిధ జిల్లాల యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

ఆదివారం
4 జనవరి 2026

# బీసీల పరిరక్షణ చట్టం తెలంగాణలో అమలు చేయాలి

## రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్: బీసీల పరిరక్షణకు ప్రత్యేక చట్టం తెలంగాణలో అమలు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, బీసీ జెఏసి చైర్మన్, ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన బీసీ నేతల మీడియా సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎస్సీ/ఎస్టీలకు ఉన్న అట్రాసిటీల చట్టం (షెడ్యూల్డ్ కాస్ట్స్ అండ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీస్) యాక్ట్, 1989) మాదిరిగా బీసీలకు కూడా పరిరక్షణ చట్టం తీసుకురావాలని, ఈ చట్టం అమలు ద్వారా బీసీలపై జరుగుతున్న దాడులు, హింసలు, వివక్షలను అరికట్టవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు."తెలంగాణలో బీసీలు సమాజంలో అత్యధిక సంఖ్యలో ఉన్నప్పటికీ, వారిపై జరుగుతున్న అన్యాయాలు, దాడులు పెరిగిపోతున్నాయి. ఇటీవలి కుల గణన సర్వేలో కూడా బీసీ వర్గాలు ఈ డిమాండ్‌ను బలంగా వినిపించాయి. తెలంగాణ కమిషన్ ఫర్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ నిర్వహించిన పబ్లిక్ హియరింగ్‌లలో (అదిలాబాద్, నిజామాబాద్) బీసీలు ఈ చట్టం కోసం పదేపదే కోరారు. బీసీలలోని అనేక ఉప-కులాలు (వడ్డెర, పిచకుంటల, బుడబుక్కలోళ్లు,, మందులోళ్లు మొదలైనవి) 'సంచార జాతులు'గా పిలువబడుతూ, ఎస్సీ/ఎస్టీల కంటే మరింత వెనుకబడి, అనక్షరాస్యులుగా ఉన్నారు. వారిపై దాడులు, హరాస్‌మెంట్ కేసులు పెరుగుతున్నాయి, కానీ రక్షణ లేదు" అని వివరించారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి గాంధీజీ పేరును తొలగించడం అన్యాయం

## - టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి గాంధీజీ పేరును తొలగించడం అన్యాయం అని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. హైదరాబాద్, ఇందిరా పార్క్ ధర్నా చౌక్ లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి గాంధీజీ పేరును తొలగించి, ఆ చట్టాన్ని నిర్వీర్యం చేయడాన్ని నిరసిస్తూ ఐ.ఎన్.టి.యు.సి ఆధ్వర్యంలో శనివారం జరిగిన గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్స్ యూనియన్ భారీ ధర్నాలో బి. మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ ధర్నాలో ఐ.ఎన్.టి.యు.సి జాతీయ అధ్యక్షులు డా. జి సంజీవ రెడ్డి, ముఖ్య ఉపాధ్యక్షులు, రాష్ట్ర కనీస వేతనాల సలహా బోర్డు చైర్మన్ బి. జనక్ ప్రసాద్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగుళ్ళ రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి వై. నాగన్న గౌడ్, భాస్కర్ రెడ్డి, అదిల్ షరీఫ్, ఫీల్డ్ అసిస్టెంట్స్ యూనియన్ నేతలు సిద్ది రాజు, బి. రవి, చల్ల వెంకటేశ్వరులు తదితరులు పాల్గొనగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.డి. చంద్ర శేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బి. మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం రూపకర్త అయిన మహాత్మా గాంధీ పేరును తొలగించడం రాజ్యాంగ విలువలకు, ప్రజాస్వామ్యానికి విరుద్ధమని తీవ్రంగా ఖండించారు. గ్రామీణ పేదల జీవనాధారంగా నిలిచిన ఈ పథకానికి గాంధీజీ పేరు అనుసంధానమై ఉండటం చరిత్రాత్మక అవసరమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వెనక్కి తీసుకునే వరకు కాంగ్రెస్ పార్టీ కార్మికులు, రైతులు, పేదల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ల హక్కులు, ఉపాధి భద్రత కోసం కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. డా. జి సంజీవ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ పేద ప్రజలకు ఉపాధి అందిస్తూ గాంధీ పేరు మరియు ఆదర్శాలతో స్పష్టంగా ముడిపడి ఉన్న చట్టం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి గాంధీజీ పేరును తొలగించడం దుర్మార్గం అని ఆగ్రహం వ్యక్తం చేసారు. గ్రామీణ పేదలకు గౌరవం, పని, సామాజిక మరియు ఆర్థిక న్యాయాన్ని హామీ ఇవ్వడానికి అప్పటి కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని తీసుకువచ్చిందని గుర్తు చేసారు. దీని స్థానంలో ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వీబీ-జీ రామ్ జీ చట్టం గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్మికుల హక్కులను కాలరాస్తోందని తెలిపారు. వీబీ-జీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేసేవరకు దేశవ్యాప్తంగా ఐ.ఎన్.టి.యు.సి పోరాడుతుందని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్స్ లకు ఐ.ఎన్.టి.యు.సి అండగా ఉంటుందని తెలిపారు.




# ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు మధురానగర్ సంక్షేమ సమితి వారి నూతన సంవత్సర శుభకాంక్షలు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: నూతన సంవత్సరం సందర్భంగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్‌ను మధురానగర్ సంక్షేమ సమితి నేతలు శనివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు. అనంతరం సంక్షేమ సమితి నేతలు మాట్లాడుతూ నిత్యం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అంకితభావంతో పనిచేస్తూ, అలుపెరుగక అనునిత్యం ప్రజల మధ్యన ఉంటూ వారికి అందుబాటులో ఉంటున్న ప్రజా నాయకులు వి.నవీన్ యాదవ్ అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మున్ముందు మరిన్ని ఉన్నత పదవులు అలంకరిస్తూ వారి సేవలు విస్తృత పర్చాలని ఆకాంక్షించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి భారీగా నిధులు మంజూరు చేయిస్తూ అభివృద్ధి బాటలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధురానగర్ సంక్షేమ సమితి కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిభాయి పూలేకు నివాళ్లు అర్పించిన అఖిల భారత విశ్వకర్మ మహాసభ ప్రతినిధులు

- స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళా ఉద్యకారిణి సావిత్రబాయి పూలే
- సావిత్రి భాయి పూలే స్ఫూర్తితో మహిళల విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి
- అఖిల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాదం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సావిత్రి భాయి పూలే స్ఫూర్తితో మహిళల విద్యాభివృద్ధికి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాన రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం తెలిపారు. కుల, మత బేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి, ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె నూతన వ్యవస్థ కసం, ప్రాణాల్ని సైతం ఫణంగా పెట్టి సమిష్టిగా పోరాటం చేసిందన్నారు. శనివారం సావిత్రి భాయి పూలే 195 జయంతి సందర్భంగా అఖిల భారత విశ్వకర్మ మహాసభ ప్రతినిధులు నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో కౌలె జగన్నాదం, సావిత్రి పట్నాల తదితరులు పాల్గొన్నారు.



# భారత మిమిక్రీ పితామహుడు నేరెళ్ల వేణుమాధవ్

## ప్రముఖ సినీ నటుడు బాబు మోహన్




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 3 : భారత మిమిక్రీ పితామహుడు నేరెళ్ల వేణుమాధవ్ అని ప్రముఖ సినీ నటుడు , మాజీ మంత్రి బాబుమోహన్ అన్నారు. ప్రపంచ మిమిక్రీ దినోత్సవ వేడుకలు మిమిక్రీ ఆర్టిస్ట్స్ టాలెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో రవీంద్ర భారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాబు మోహన్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేరెళ్ల వేణుమాధవ్ భౌతికంగా లేకపోయినా ఆయన కళ మాత్రం సజీవంగా ఉందన్నారు. మిమిక్రీ రంగంలో వేణుమాధవ్ చేసిన సేవలు మరువలేవన్నారు. లోకనాథం నందికేశ్వర రావు రచించిన మిమిక్రీ లో నేను విన్నవి కన్నవి పుస్తకాన్ని ఆవిష్కరించారు. మిమిక్రీ ఆర్టిస్ట్స్ టాలెంట్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రముఖి చంద్రశేఖర్ సభ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ప్రముఖ సంఖ్యా శాస్త్రవేత్త దైవజ్ఞ శర్మ, ప్రముఖ మిమిక్రీ కళాకారులు జల్లారపు రమేష్, సంస్థ కార్యదర్శి శీలం అజాద్, కోశాధికారి సత్య, వైస్ ప్రెసిడెంట్ పిట్టల మధు తదితరులు పాల్గొన్నారు.

# మైనంపల్లి హన్మంతరావును కలిసిన కాంగ్రెస్ నాయకులు





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : 2026 కొత్త ఏడాది ఆగమనాన్ని పురస్కరించుకుని 186 మౌలాలి డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు శనివారం మల్కాజిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావును మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకే, శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు హమీద్, ఫరూక్, వెంక టేష్, మందభాస్కర్, జాన్ బీ, మైమూదా బేగం,షకీల్, చందు, ప్రేమ్, అజయ్, సయ్యద్, పద్మా, సునీత, అనిత తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి ఈటలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కృష్ణ గోపాల్ సేవా సమితి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్‌ను శనివారం కృష్ణ గోపాల్ సేవా సమితి సభ్యులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా కృష్ణ గోపాల్ సేవా సమితి సేవా కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్, జాయింట్ సెక్రటరీ మనోజ్‌గుప్తా, ఈ సి సభ్యులు సిద్దార్ధ్ పాల్కం, దినేష్ కాళి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# అరెస్టులకు దారి తీసిన ఆటో డ్రైవర్ల అసెంబ్లీ ముట్టడి



- ఆటో డ్రైవర్ల చలో అసెంబ్లీ
- అడ్డుకున్న పోలీసులు
- తీవ్ర వాగ్వాదం, తోపులాట, ఉద్రిక్తత
- రోడ్డుపై బైఠాయించిన ఆటో డ్రైవర్లు బలవంతంగా అరెస్ట్ చేసిన పోలీసులు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తమ ఎన్నికల మానిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలనీ డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్స్ జెఏసి చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించింది. వందలాదిమంది ఆటో డ్రైవర్లు జెఏసి ఆధ్వర్యంలో హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ వద్దనుండి పెద్దఎత్తున నినాదాలు చేస్తూ అసెంబ్లీ వైపు దూసుకెళ్తుండగా, పోలీసులు అడ్డుకోగా తీవ్ర వాగ్వాదం, తోపులాట జరిగి ఉద్రిక్తతకు దారితీసింది. దింతో ఆటో డ్రైవర్ల రోడ్డుపై బైఠాయించగా పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్ లకు తరలించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్స్ జెఏసి కన్వినర్ బి. వెంకటేశం, జెఏసి నేతలు వేముల మారయ్య (బి.ఆర్.టి.యు), ఏం.ఏ. సలీం (తెలంగాణక్ జాగృతి), ఈ. ప్రవీణ్ (టి.యు.సి.ఐ), ఏ. సత్తి రెడ్డి (టి.ఏ.డి.ఎస్), ఫి.యాదగిరి (టి.ఎన్.టి.యు.సి), శివానందం (టి.ఏ.ఎం.డి.యు) ఎండి. బాబా (సిఐటియు) లు పాల్గొనగా బి. వెంకటేశం మాట్లాడుతూ, ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మహాలక్ష్మి పథకం వల్ల అనేక మంది ఆటో డ్రైవర్లు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. 100% పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు, నిత్యావసర వస్తువుల ధరల అనుగుణంగా ఆటో మీటర్ చార్జీలు కిలో మీటర్ కు రూ.20,మినిమం ఛార్జి రూ.50 కు వెంటనే పెంచాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఆటో డ్రైవర్ కు సంవత్సరానికి రూ. 12 వేల ఆర్థిక సహాయం అందజేయాలని, రవాణారంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, హైదరాబాద్ నగరంలో అక్రమంగా తిరుగుతున్నఓలా, ఉబెర్, రాపిడో ద్విచక్ర వాహనాలను నిషేధించి, ఓలా, ఉబెర్, రాపిడో యాప్ లను నిషేధించి రాష్ట్ర ప్రభుత్వమే యాప్ ను తీసుకరావాలని అయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్. అశోక్, సిహెచ్. జంగయ్య, ఏం. కృష్ణ, ఏం. నరసింహ, శ్రీనివాస్, శ్యామ్ లాల్, మల్లి కార్జున్ (ఏఐటీయూసీ), లింగం గౌడ్ (టి.యు.సి.ఐ) లు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయం పార్సిగుట్టలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు

సీతాఫలమండి, మేజర్ న్యూస్: అణగారిన వర్గాల జీవితాల్లో అక్షర జ్యోతులు వెలిగించిన మహనీయురాలు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే గారని, వారి జన్మదినమైన జనవరి 3ను భారత ప్రభుత్వం తక్షణమే జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని ఎమ్మార్పీఎస్ హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి డప్పు మల్లికార్జున్ మాదిగ డిమాండ్ చేశారు. పార్సిగుట్ట ఎంఆర్పిఎస్ జాతీయ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే గారి 195వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యావ్యాప్తి కోసం, సమాజ అభ్యున్నతి కోసం, మహిళల కోసం, మానవ హక్కులు కోసం సావిత్రి బాయి పూలే గారు చేసిన త్యాగం, నడిపిన పోరాటం చారిత్రాత్మకమైనదని అన్నారు. సామాజిక అసమానతల నిర్మూలనకై పోరు నడిపిన సామాజిక వైతాళికురాలు అని తన భర్త స్థాపించిన సత్యశోధక సమాజాన్ని ముందుకు నడుపుతూ సమాజంలో ఉన్న మూడదురాచారాల మీద అలుపెరుగని పోరాటం చేసిన వీరవనిత అని కొనియాడారు. సావిత్రిబాయి పూలే జయంతి, వర్ధంతిలను ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. సావిత్రిబాయి పూలే గారి ఆశయాల సాధన కోసం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఉద్యమిస్తామని,



వారు కలలుగన్న స్వప్నాన్ని సాకారం చేసేలా, వారి సమాజ అభ్యున్నతికి ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ కృషి చేస్తోందని తెలిపారు. ఎమ్మార్పీఎస్నాయకులు ఎడ్లరుద్రి మాదిగ అధ్యక్షత జరుగగా కార్యక్రమంలో పాల్గొన్న బేకి సత్యనారాయణ మాదిగ, ఆనంద్, ప్రభాకర్, గంజి నవీన్, రాజ్ కుమార్ నేత, బొల్లు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ విద్యావిధానంకు వ్యతిరేకంగా భవిష్యత్ దేశ వ్యాప్తంగా పోరాటం

- హైదరాబాద్‌లో ఎస్ఎఫ్ఐజాతీయ కన్వెన్షన్ ప్రారంభం - భారీ ర్యాలీ బహిరంగ సభ



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :హైదరాబాద్: దేశంలో విద్యారంగంలో జాతీయ విద్యావిధానం -2020 అమలు చేయడం ద్వారా విద్యారంగాన్ని అఘాతంలోకి వెళ్తుందని, బిజెపి జాతీయ విద్యావిధానం పేరుతో విద్యలో మతోన్మాద విధానాలు అమలు చేస్తుందని దీని ద్వారా ఆరెస్సెస్ ఎజెండా భాగం చేసి అసమానతలు పెంచుతుందని వక్తలు అభిప్రాయ పడ్డారు.

ఎస్ఎఫ్ఐ జాతీయ కన్వెన్షన్ సందర్భంగా స్థానిక నారాయణ గూడ చౌరస్తా నుండి సుందరయ్య విజ్ఞాన కేంద్రం వరకు భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు. ఎస్.రజనీకాంత్ అధ్యక్షత బహిరంగ సభను నిర్వహించారు. దేశవ్యాప్తంగా జాతీయ విద్యావిధానం వ్యతిరేకంగా పోరాటం ఉదృతం: శ్రీజన్ భట్టాచార్య, ఎస్ఎఫ్ఐ ఆలిండియా ప్రధాన కార్యదర్శి. అన్నారు.జాతీయ విద్యావిధానం దేశాన్ని అభివృద్ధి చేస్తుందని బిజెపి, నరేంద్ర మోదీ నమ్మించి మోసంచేశాడని కానీ ఆచరణలో దేశంలో 1 లక్ష పైగా పాఠశాలలు మూసివేసి, 1 లక్ష పైగా టీచర్ పోస్టులు ఖాళీగా ఉంచిందని అన్నారు. అందుకే ఎస్ఎఫ్ఐ దేశ వ్యాప్తంగా ఈ విద్యావిధానానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమ కార్యచరణ రూపోందించామని తెలిపారు. ,మధ్యప్రదేశ్ ,హైదరాబాద్,కలకత్తా, ఢిల్లీ, చెన్నై నగరాల్లో విద్యావిధానం వ్యతిరేకంగా పోరాట కార్యచరణ రూపోందించాలని నిర్ణయించామని తెలిపారు.

బిజెపి నుండి దేశాని కాపాడటమే విద్యార్థుల కర్తవ్యం : ఎస్ఎఫ్ఐ ఆలిండియా అధ్యక్షుడు ఆదర్శ్ ఎం. సాజి: పేర్కొన్నారు.ప్రారంభ సభలో ఆలిండియా అధ్యక్షుడు ఆదర్శ్ ఎం.సాజి మాట్లాడుతూ దేశాన్ని బిజెపి తన విధానాలతో తీవ్ర నష్టం చేస్తుందని అందుకే బిజెపి విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన భాధ్యత విద్యార్థులదే అని అన్నారు. ఈ బహిరంగ సభలో ఎస్ఎఫ్ఐ ఆలిండియా సహాయ కార్యదర్శి రోహిదాస్, కేంద్ర కమిటీ సభ్యులు ఎం.మమత,బస్వరాజు, శివప్ప, సుజాత,మనీషా, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాక్షులు డి.కిరణ్, బి.శంకర్, కె.ప్రశాంత్, సహాయకార్యదర్శి దీపికా,రంజిత్, శ్రీకాంత్ ,హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు లెనిన్ గువేరా ,హైదరాబాద్ జిల్లా నాయకత్వం శ్రీమాన్, నాగేందర్, రజనీకాంత్, స్టాలిన్,రమ్య, సహాన, ప్రవీణ్, చరణశ్రీ, ప్రశాంత్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన వెంకటేష్‌గౌడ్, ప్రసాద్‌గౌడ్



జవహర్ నగర్, మేజర్న్యూస్ః నూతన సంవత్సంను పురస్కరించుకుని మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని శనివారం జవహర్‌నగర్ బీఆర్ఎస్ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. బోయిన్‌పల్లిలోని ఆయన నివాసంలో బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి, ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శి కూటికంటి వెంకటేష్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు బండకింది ప్రసాద్‌గౌడ్, నాయకులు బోయిన్‌పల్లి నర్సింహులు తదితరులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అంద జేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



## నారపురాజు సావిత్రి జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచందర్ రావు సతీమణి నారపురాజు సావిత్రి జన్మదినం సందర్భంగా నారపురాజు సావిత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కా జిగిరికి చెందిన బీజేపీ సీనియర్ ఆర్ కె శ్రీని వాస్, జిల్లా కోశాధికారి జీడి బాలచందర్ గౌడ్, కార్యదర్శి సందిల రమేష్ గౌడ్, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొమ్మాటి సంతోష్ కుమార్, జై శ్రీరాం కిరణ్, రాందాసు ధన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతోత్సవ కార్యక్రమాలు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; నిమ్న వర్గాల అభ్యున్నతి కోసం, మహిళా విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన సామాజిక కార్యకర్త, రచయిత్రి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జూబ్లీ హిల్స్ డివిజన్ ఫిలిం నగర్ చౌరస్తాలో గల సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన పి విజయ రెడ్డి. కార్యక్రమంలో జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన్ యాదవ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# రసాయన శాస్త్రంలో శ్రీధర్ రెడ్డికి పీహెచ్‌డీ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి శ్రీధర్ రెడ్డి తుమ్మల డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'శక్తివంతమైన క్యాన్సర్ నిరోధక కారకాలుగా పనిచేసే ట్రయాజోల్స్, టెట్రాజోల్స్, పైరజోల్స్ తో సహా అజోల్ హైబ్రిడ్ ల కోసం ఒక కొత్త సంశ్లేషణ పద్ధతి'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న రసాయన శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శివకుమార్ కొప్పుల శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.

డాక్టర్ శ్రీధర్ రెడ్డి పరిశోధన నూతన అజోల్ ఆధారిత హైబ్రిడ్ అణువుల సంశ్లేషణ, సంభావ్య క్యాన్సర్ నిరోధక ఏజెంట్లుగా వాటి మూల్యాంకనంపై దృష్టి పెట్టినట్టు వెల్లడించారు. బహుళ మానవ క్యాన్సర్ కణ తంతువులలో ప్రామాణిక రిఫరెన్స్ ఔషధాలతో పోలిస్తే అనేక సంశ్లేషణ సమ్మేళనాలు అత్యుత్తమ ఇన్ విట్రో యాంటీ క్యాన్సర్ కార్యాచరణను ప్రదర్శించినట్టు తెలిపారు. మాలిక్యులర్ డాకింగ్, ఇన్ సిలికో అడ్మిట్ అధ్యయనాలు వాటి బలమైన బైండింగ్ అనుబంధం, ఔషధ పోలిక, చికిత్సా సామర్థ్యాన్ని మరింత నిర్ధారించినట్టు వివరించారు.డాక్టర్ శ్రీధర్ రెడ్డి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



నూతనంగా ఖైరతాబాద్ జోన్ జోనల్ కమిషనర్‌గా నియమితులైనటున డాక్టర్ ప్రియాంక అలా ఐఏఎస్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన పి విజయ రెడ్డి. మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్

# హిందూ దేవతలపై అభ్యంతర మాటలు హేయమైన చర్య

## యూట్యూబర్ అన్వేష్‌పై చర్యలు తీసుకోవాలి

## వనస్థలిపురం పి.ఎస్‌లో ఫిర్యాదు చేసిన వనస్థలిపురం బిజెపి నాయకులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃహిందూ దేవి, దేవతలను కించపరిచే విధంగా మాట్లాడుతూ యూ ట్యూబ్‌లో తల తోకలేని కంటెంట్ ని ప్రదర్శిస్తు సీతాదేవి మీద, ద్రౌపది మీద అభ్యంతర మాటలు మాట్లాడుతూ దేశంలోని స్త్రీలకు రక్షణ లేదంటూ దేశం మీద విషం కక్కుతున్న యూ ట్యూబర్ నా అన్వేషణ అన్వేష్ పై చర్యలు తీసుకోవాలని వనస్థలిపురం భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు కాటం క్రాంతిగౌడ్ కోరారు. ఈ మేరకు బిజెపి నాయకులతో కలిసి వనస్థలిపురం పోలీస్‌స్టేషన్‌లో యూ ట్యూబర్ అన్వేష్‌పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బిజెపి రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు మాట్లాడుతూ వివిధ దేశాల్లో తిరుగుతూ పాములు, కప్పలు, పందులు తిని, దేశంలో స్త్రీలకు రక్షణ లేదు, దేశంలో శుభ్రత లేదంటు పలు మార్లు భారత దేశం మీద విద్వేశం గక్కుతున్న అన్వేష్ దమ్ముంటే భారతదేశంలో కాలు పెట్టు నీ అంతు చూస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాజేంద్రప్రసాద్, సీనియర్ నాయకులు నాయికి శ్రీ కాంత్‌రెడ్డి, డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శిలు అరుణ్‌జోగి, చీలా రోజ, ఓబిసిమోర్చా అధ్యక్షులు అనిల్‌గౌడ్, కార్యదర్శి పోరెడ్డి రామిరెడ్డి, కోశాధికారి అశోక్‌కుమార్ వాగ్మోడ్, అద్వైత్, రాహుల్ పాల్గొన్నారు.

# శారదానగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు భవనం ప్రారంభోత్సవం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃహయత్‌నగర్ డివిజన్ పరిధిలోని శారదానగర్ కాలనీలో కాలనీ కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు భవనాన్ని శనివారం కాలనీ సంక్షమ సంఘం సభ్యులు, కార్పోరేటర్ నవజీవన్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ సభ్యులు మాట్లాడుతూ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి చొరవతో మొదటి అంతస్తు ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగిందని గుర్తు చేశారు. వారు దాదాపు 90 లక్షల రూపాయలు ప్రత్యేకంగా మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇందులో సీనియర్ సిటిజన్ల వారికి కూడా సౌకర్యం కల్పిస్థామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీ వాసులు సమన్వయంతో కాలనీ అభివృద్ధి కోసం కృషి చేయడం ప్రతి ఒక్కరు హర్షించదగ్గ విషయమని, సీనియర్ సిటిజన్స్ కోసం ఒక రూమ్ ఏర్పాటు చేయడానికి తన వంతు సహకారం అందించడంతో పాటు కమ్యూనిటీ హాల్‌లో కావాల్సిన కుర్చీలు కూడా ఏర్పాటు చేయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో శారదానగర్ కాలనీ సంక్షమ సంఘం అధ్యక్షులు సామ వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.ఎల్.ఎన్. రావు, ట్రెజరర్ జి. రాజశేఖర్, ఉపాధ్యక్షులు ఎల్.వి. సుబ్బారావు, ఎన్.సుధాకర్, జాయింట్ సెక్రటరీలు కె. ఇందిర, శ్రీనివాసరావు, సభ్యులు బాలక్రిష్ణ, కోటశ్వర్‌రావు, చంద్రశేఖర్, వేణు, పుష్పాం జలి, అరుణకుమారి, పి. నాగేశ్వర్‌రావు, అశోక్, పి. శ్రీనివాస్‌రావు, బి. రామి రెడ్డి, మాజీ కార్పోరేటర్ తిరుమల్‌రెడ్డి, బిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీధర్‌గౌడ్, నాయ కులు గుత్తా లక్ష్మన్‌రెడ్డి, దీపావళి శ్రావణ్‌కుమార్, దీపావళి శ్రీ కాంత్, మిట ట కంటి సత్తిరెడ్డి, ఉమా యాదవ్, జగన్మోహన్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో 11వ స్మార్త విద్వత్సభలు

## శనివారం సభ కార్యక్రమంలో పాల్గొన్న త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి, కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి సచివాలయనగర్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీ జనార్దనా నంద సరస్వతి స్వామి సంస్కృత ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో 11వ స్మార్త విద్వత్సభల రజతోత్సవములు జరుగుతున్నాయి. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి హాజరయ్యారు. రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, హయత్‌నగర్ ఎమ్మార్వో జానకి హాజరై స్మార్త విద్వత్సభలు హిందూ ధర్మంలోని స్మార్త సంప్రదాయానికి చెందిన విశిష్ట సమావేశాలన్నారు. వీటి ద్వారా వేదాలు, శాస్త్రలు,తత్వశాస్త్రం, అద్వైతం, యోగం వంటి అంశాలపై చర్చలు జరుగుతాయని, వేద పారాయణం, వైదిక కర్మల నిర్వహనకు ఇవి ముఖ్య వేదికలుగా నిలుస్థాయని తెలిపారు. పండితులు, భక్తులు జ్ఞానాన్ని పంచుకోవడంతో పాటు సంప్రదాయాలను కాపాడేందుకు ఈ సభలు ఎంతగానో దోహదపడుతున్నాయన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శూలపాణి, ఆలయ కమిటి చైర్మన్ కొలిశెట్టి లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, ఆధ్యాత్మిక వేత్తలు మంగపతిరావు, సిహెచ్.వి.ఆర్.కె మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై అలెర్ట్‌గా ఉండాలి




హయత్ నగర్, మేజర్ న్యూస్: సైబర్ మోసాలపై అలెర్ట్ గా ఉండాలని హయత్ నగర్ సీఐ నాగరాజు గౌడ్ సూచించారు. శనివారం హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత సెల్ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా జాతీయ మహిళ ఉపాధ్యాయ దినోత్సవం, సీఐ నాగరాజు ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ ప్రొఫెసర్ నాగేంద్ర మాట్లాడుతూ 1848లో భిదేవాడలో మొదటి మహిళా పాఠశాలను ప్రారంభించడం ద్వారా అణగారిన వర్గాల అభ్యున్నతికి, వెనుకబడిన బాలికలకు విద్యను అందించడంలో సావిత్రి బాయి పూలే చేసిన త్యాగం గురించి వివరించారు. డాక్టర్ గీతా నాయక్ మాట్లాడుతూ విద్య ద్వారా సమానత్వం సాధ్యమని, దేశంలో మహిళలకు అన్ని రంగాల్లో సమానత్వంగా అవకాశా ఇవ్వాలని, అప్పుడే సమాజంలో అభివృధి సాధ్యమని తెలిపారు. మహిళా సాధికారత విభాగం కోఆర్డినేటర్ డా. అపర్ణ చతుర్వేది మాట్లాడుతూ ఆ రోజుల్లో సమాజంలో మహిళలకు విద్యను అందించడం కోసం ఉపాధ్యాయురాలిగా ఆమె వేధింపులకు గురైన అన్ని అడ్డంకులకు వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు. ఈ సందర్భంగా అర్షియా బికాం సిఎ సావిత్రి బాయి పూలే వేషధారణలో ఆమె త్యాగా మరియు సంస్కరణలను గుర్తుచేసుకోవాలని మనందరికీ సందేశం ఇచ్చింది. హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ సహకారంతో ఇంటర్నల్ కంప్లైంట్ సెల్, మహిళా సాధికారత సెల్ ద్వారా ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ అనే మరో కార్యక్రమం నిర్వహించబడింది. స్టేషన్ హౌస్ ఆఫీసర్ నాగరాజు గౌడ్, ఎస్ఐ సంతోష్ కుమార్ వివిధ రకాల సైబర్ నేరాలను వివరించారు. ఈ నేరాల నుండి తమను తాము ఎలా రక్షించుకోవాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఐసిసి కన్వీనర్ డాక్టర్ అనిత అధికారుల కృషికి కృతజ్ఞత తెలిపారు. హయత్ నగర్ స్టేషన్ సిఐ నాగరాజు మాట్లాడుతూ విద్యార్థు, ప్రజ అప్రమత్తతతో , అవగాహనతో ఉండాలని, సైబర్ క్రైమ్ జరగ గానే 1930 ఫోన్ చేయాలని, సైబర్క్రైమ్ పోర్టల్ లో కంప్లైంట్ బుక్ చేయాలని గోల్డెన్ అవర్ లో ఫ్రాడ్ ను నియంత్రించవచ్చని తెలిపారు. కళాశాల గ్రంథాలయానికి సంస్కృత గెస్ట్ అధ్యాపకురా సుభాషిణి గ్రంథాలయానికి ఆరువేల వి గల ఇరవై పుస్తకా , అవి పోటీపరీక్షల పుస్తకా వితరణ చేశారు. వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస రెడ్డి, ఇందిర, విద్యా సమన్వయకర్త డాక్టర్ బి.నర్సింహ, మహిళా సాధికారత సెల్ కన్వీనర్ డాక్టర్ అపర్ణ చతుర్వేది, ప్రొఫెసర్ నాగేంద్ర, డాక్టర్ గీతా నాయక్, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ వెంకట్ లక్ష్మి, డాక్టర్ అనిత, డాక్టర్ ధనరాజ్, డాక్టర్ నాగరాజ్, డాక్టర్ గంగాధర్ , డాక్టర్ సుబ్రమణ్యం, డాక్టర్ శ్రీపతి నాయుడు, డాక్టర్ రమాదేవి, డాక్టర్ నర్సింహ, రమాదేవి, డాక్టర్ దుర్గాప్రసాద్ , కళాశాల విద్యార్థినీ విద్యార్థు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి శుభాకాంక్షలు వెల్లువ




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. శనివారం ఆయన క్యాంపు కార్యాలయంలో మల్కాజిగిరి, మౌలాలి డివిజన్ లకు చెందిన బీఆర్ఎస్ నాయకులు కలిసి పూలబొకే అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ గ్రేటర్ మాజీ కార్యదర్శి అమీనుద్దీన్, వాస గోని శ్రీనివాస్ గౌడ్, వంశీ ముదిరాజ్,జోగు శ్రీనివాస్, గౌలీకర్ దినేష్, నవాబ్, కిరణ్ కుమార్, మారుతీ ప్రసాద్, మదన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు

# జయంతి! :



సావిత్రిబాయి పూలే జన్మదిన సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠాగోపాల్, ముచ్చకుర్తి ప్రభాకర్, రామచంద్ర, ఆర్కేప్రసాద్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు : ముషీరాబాద్ మేజర్ న్యూస్

# అక్షర సమరం చేసిన సావిత్రి బాయిపూలే

## : కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్




మల్కాజిగిరి,మేజర్ న్యూస్ : తొలి భార తీయ మహిళా ఉపాధ్యాయురాలు, గొప్ప సంఘ సంస్కర్త, స్ఫూర్తి ప్రధాత సావిత్రి బాయిపూలే అని గౌతంనగర్ డివిజన్ కార్పొ రేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నా రు. శనివారం సావిత్రి బాయిపూలే జయంతి సందర్భంగా గౌతంనగర్ చౌరస్తాలోని ఆమె విగ్రహానికి కార్పొరేటర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భం గా కార్పొరేటర్ మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే ఆనాటి రోజులలో వేళ్ళూనిన కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. మహిళలకు విద్య, పురుషుడితో సమాన హక్కుల కోసం పోరాటం చేశారని ఆమె తెలి పారు. మహిళల చదువు కోసం పాఠశాలలు ఏర్పాటు చేసి అక్షర సమరం చేసిన సామా జిక విప్లవ యోధురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. తన భర్త జ్యోతిరావు పూలే అడుగు జాడల్లో నడిచి సమాజానికి ఆమె చేసిన సేవలు మరువలేనివి అని కార్పొ రేటర్ సునీత రాముయాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయ కులు మేకల రాముయాదవ్, జనరల్ సెక్రటరి బైరు అనిల్, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

## మహేష్ కుమార్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 3 : నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాల తో వర్ధిల్లాలని పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆకాంక్షించారు. నూతన సంవత్సరం సందర్భంగా పీసీసీ ప్రధాన కార్యదర్శి నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్, శ్రీకాంత్ నేత తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని తెలిపారు.

# కిమ్స్ ఆస్పత్రిలో జాతీయస్థాయి రుమటాలజీ సదస్సు



▶▶ క్లినికల్ రుమటాలజీ కాన్ఫరెన్స్-2026

▶▶ ప్రపంచంలోనే మొట్టమొదటి కేసు ఆధారిత సదస్సు

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఆర్థరైటిస్, ఆస్టియో ఆర్థరైటిస్, లూపస్, ఆటో ఇమ్యూన్ వ్యాధులు తదితర రుమటాలజీ సమస్యలకు ప్రపంచవ్యాప్తంగా అనేక కొత్త రకాల చికిత్సా పద్ధతులు వస్తున్నాయని, వీటి గురించి రుమటాలజిస్టులు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ రోగులకు సాంత్వన కలిగించేందుకు ప్రయత్నించడం ముదావహమని కిమ్స్ ఆస్పత్రుల ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బొల్లినేని భాస్కరరావు అన్నారు. ఆస్పత్రి ప్రాంగణంలో రెండు రోజుల పాటు జరిగే క్లినికల్ రుమటాలజీ కాన్ఫరెన్స్ 2026 (సీఆర్‌సీ 2026) సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశం నలుమూలల నుంచి 400 మందికి పైగా రుమటాలజిస్టులు ఈ సదస్సుకు హాజరయ్యారు. రెండు సంవత్సరాలకు ఒకసారి మాత్రమే నిర్వహించే ఈ సదస్సులో ప్రధానంగా అనుభవజ్ఞులైన రుమటాలజిస్టులు అత్యంత సంక్లిష్టమైన కేసులకు ఎలా చికిత్స చేశారన్న విషయాన్ని కేసుల వారీగా చర్చించిన తరువాత, తద్వారా సదస్సులో పాల్గొన్న అందరికీ ఈ తరహా కేసులకు ఎలా చికిత్స చేయాలన్న విషయాలను సోదహరణంగా వివరించారు.సదస్సు ప్రారంభోత్సవం లో కిమ్స్ ఆస్పత్రి సీఎండీ డాక్టర్ బొల్లినేని భాస్కరరావు, కిమ్స్ హాస్పిటల్స్ సికింద్రాబాద్ మెడికల్ డైరెక్టర్ డా. సంబిత్ సాహు, డా. బి. శ్రీనివాస్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్, మినిస్టర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, డా. వినోద్ రవీంద్రన్ ప్రెసిడెంట్ ఎలెక్ట్, ఇండియన్ రుమాటాలజీ అసోసియేషన్, సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రి రుమటాలజీ విభాగం క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ శరత్ చంద్రమౌళి, హైదరాబాద్ రుమటాలజీ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ రాజ్‌కిరణ్ తదితరులు పాల్గొన్నారు. సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ వీరవల్లి శరత్ చంద్ర మౌళి, సీఆర్‌సీ 2026 సైంటిఫిక్ ఛైర్ డాక్టర్ వినోద్ రవీంద్రన్, నేతృత్వంలో జరిగిన ఈ సదస్సులో రుమటాయిడ్ ఆర్థరైటిస్, లూపస్, యాంకైలోజింగ్ స్పాండిలైటిస్, సోరియాటిక్ ఆర్థరైటిస్, గౌట్, వాస్కులైటిస్, బాల్య ఆర్థరైటిస్, అరుదైన రుమాటిక్ కండిషన్ల వంటి అంశాలపై చర్చించారు. ఈ సదస్సులో ట్రైనీల కోసం రుమటాలజీ క్విజ్ కూడా నిర్వహించారు. ఇది యువ రుమటాలజిస్టులకు వారి జ్ఞానాన్ని పరీక్షించడానికి ఆకర్షణీయమైన వేదికను అందించింది. సీఆర్‌సీ 2026 ప్రత్యేకతలలో ఒకటి కొత్తగా చేర్చిన ఇమేజ్ పోటీ. సదస్సులో పాల్గొన్న పలువురు ఈ అంశంలో చాలా చురుగ్గా పాల్గొన్నారు. సదస్సుకు తమ సృజనాత్మక కోణాన్ని జోడించారు. అదనంగా, భారతదేశం నలుమూలల నుండి 269 కేసు సారాంశాలను సమర్పించారు. ప్రతి కేటగిరీలో ఎంపిక చేసిన ముఖ్యమైన కేసులను కాన్ఫరెన్స్ సెషన్లలో చర్చించారు.

ఈ సందర్భంగా డాక్టర్ వీరవల్లి శరత్ చంద్రమౌళి మాట్లాడుతూ,"సీఆర్‌సీ 2026 విజయవంతం కావడం, దేశవ్యాప్తంగా ఉన్న రుమటాలజిస్టులు ఉత్సాహ భరితంగా భాగస్వామ్యం వహించడం ఎంతో సంతోషంగా ఉంది. ఇక్కడ సదస్సులో హాజరైన అనుభవజ్ఞులైన రుమటాలజిస్టులు అందరూ తమ తమ విజ్ఞానాన్ని పదిమందితో పంచుకోవడం, అత్యంత సమస్యాత్మకమైన కేసుల గురించి చర్చించడానికి ఈ సదస్సు ఒక విలువైన అవకాశాన్ని కల్పించింది. ఇందులో ప్రధానంగా రుమాటిక్, కండరాలు, లూపస్ వ్యాధులపై అవగాహన పొందగలిగాము" అన్నారు.

భారతదేశంలో రుమటాలజీ రంగాన్ని అభివృద్ధి చేయడానికి క్లినికల్ రుమటాలజీ కాన్ఫరెన్స్ 2026 ఒక ప్రముఖ వేదికగా తన ప్రాముఖ్యతను మరోసారి నిరూపించింది. రుమటాలజీలో విజ్ఞాన భాగస్వామ్యం, వృత్తిపరమైన అభివృద్ధి సంప్రదాయాన్ని కొనసాగించడానికి సిద్ధంగా ఉన్న సీఆర్‌సీ తదుపరి ఎడిషన్ కోసం ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం అవుతున్నాయి.

## మహిళా సాధికారతకు స్ఫూర్తి సావిత్రిబాయి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :మహిళా సాధికారత కు స్ఫూర్తి సావిత్రిబాయి పూలే అని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. రాంనగర్ లోని ఆయన నివాసంలో సావిత్రీ బాయి పూలే జయంతి సభ జరిగింది.బిజేపీ మహిళా కార్పొరేటర్స్ రాజ్యాధికారం సాధనలో ఎదగాలని ఆయన ఆకాంక్షించారు .రాష్ట్రబీజేపీ కార్యదర్శి బండారు విజయ లక్ష్మి ఈ వేడుకను నిర్వహించారు. వై.అమృత పావనివినయ్ కుమార్ సుప్రియ నవీన్ గౌడ్ కే.ఉమారమేష్ యాదవ్ కొనతం దీపిక నరేష్ సరళ రవి చారి- బీజేపీ కార్పొరేటర్స్ పాల్గొన్నారు.మాజీ మేయర్ బండా కార్తీక చంద్రారెడ్డి జీ. ఆనంద గౌడ్ డాక్టర్ శిల్పారెడ్డి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలుఈ వేడుకల్లో పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



హైదరాబాద్, మేజర్ న్యూస్: ది జర్నలిస్ట్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ జూబ్లీహిల్స్ కార్యాలయంలో శనివారం సొసైటీ అధ్యక్షుడు గోపరాజు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు గోపరాజు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళా చైతన్యానికి స్ఫూర్తి అని కొనియాడారు. తాను చదువు నేర్చుకుని ఆడవాళ్లు కూడా చదువు నేర్చుకుంటే వారి జీవితాల్లో రాణిస్తారని మహిళలు చదువుకోవడానికి ప్రోత్సహించిన సావిత్రిబాపూలే ఈ మహిళా సమాజానికి ఆదర్శ నాయకురాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఎం. లక్ష్మి నారాయణ, కార్యదర్శి రవీంద్ర బాబు, సంయుక్త కార్యదర్శి భాగ్యలక్ష్మి, కోశాధికారి మహేశ్వర్ గౌడ్, డైరెక్టర్ కమలాకర చారి పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్‌కు ఘన స్వాగతం పలికిన తెలంగాణ జనసేన నేతలు

- హెలిపాడ్ వద్దనే పూల బొకే అందజేసిన రాష్ట్ర నాయకులు

-కూకట్ పల్లి జనసేన ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



హైదరాబాద్, మేజర్ న్యూస్: కొండగట్టు అంజన్న ఆలయంలో టీటీడీ కేటాయించిన రూ.35.19 కోట్లతో దీక్ష విరమణ మండపం, 96 గదుల సత్రం నిర్మాణాల శంకుస్థాపనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు హెలిప్యాడ్ వద్ద జనసేన రాష్ట్ర నేతలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కొండగట్టు ఆలయానికి రావడం ఆనందంగా ఉందని అన్నారు. కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భవిష్యత్తులో తెలంగాణ అభివృద్ధికి సైతం కృషి చేస్తారని అన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్ కూడా పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలేకు బిజెపి శ్రేణుల నివాళులు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకొని హిమాయత్ నగర్ డివిజన్ కు చెందిన బిజెపి నేతలు ఆమెకు ఘనంగా నివాళులు అర్పించారు. శనివారం ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ పక్కన ఉన్న పూలే దంపతుల విగ్రహాల వద్ద నివాళి అనంతరం వారు మాట్లాడారు. మహిళల చదువుతో సమాజంలో మార్పు వస్తుందని గ్రహించిన గొప్ప వ్యక్తిగా కీర్తించారు. తానే స్వయంగా పంతులమ్మగా మారి మహిళలకు విద్య నేర్పారని అన్నారు. ఆమె చూపిన మార్గం నేటితరం మహిళలకు, సమాజానికి మార్గదర్శకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి నాయకులు, బీసీ నేతలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామిపూజలో కాంగ్రెస్ నాయకుడు ఆదం సంతోష్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న సికింద్రాబాద్ ఇంచార్జ్ కాంగ్రెస్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్. స్థానిక కాంగ్రెస్ నాయకుడు దాడిగ సందీప్ రాజ్. ఈ కార్యక్రమంలో భక్తులు స్థానికులు పాల్గొన్నారు.

## బంజారా భారత్ క్యాలండర్ ఆవిష్కరణ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : బంజారా భారత్ క్యాలెండర్ ను శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో బంజారా నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బంజారా భారత్ వ్యవస్థాపక చైర్మన్ , మాజీ ఎంపీ రవీందర్ నాయక్ మాట్లాడుతూ .. త్వరలో బంజారా రథం తో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు యాత్రను చేపట్టనున్నట్లు తెలిపారు. రవీంద్ర భారతిలో బంజారా సర్పంచులను సన్మానించేందుకు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో తమ జనాభాకు అనుగుణంగా టికెట్లు ఇవ్వాలని కోరారు. అంతేకాకుండా మైదాన ప్రాంతాల్లో ఉన్న 70 శాతం గిరిజన జనాభాను పార్టీలు విస్మరిస్తున్నాయని ఆవేదన చెందారు. రాజ్యాంగపరంగా కల్పించిన రిజర్వేషన్ స్థానాలు కాకుండా, ఇతర స్థానాలను కూడా తమకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా తమ క్యాలెండర్ ను శుక్రవారం ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంజారా భారత్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్నాయక్ ఇస్లావత్, నాగమణి, జాతీయ కోఆర్డినేటర్ రవి నాయక్ రాథోడ్, కోర్ కమిటీ మెంబర్ రఘురాం రాథోడ్, ఏపీ నాయకులు భీమా నాయక్, బోనాల నాయక్, సాంస్కృతిక విభాగం చైర్మన్ సోమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఓయు ప్రొ.విజయకు సావిత్రిబాయి పూలే ఎక్సలెన్సీ అవార్డు ప్రధానం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :మహిళల విద్యాభివృద్ధి హక్కుల కోసం సమాజంలోని రుగ్మతులను రూపుమాపడానికి తన జీవితాన్ని ధారపోసిన త్యాగమయి సావిత్రిబాయి పూలే అని ఉస్మానియా యూనివర్సిటీ ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి, ఆఫీస్ ఆఫ్ ది ఇంటర్నేషనల్ అఫైర్స్ ఉస్మానియా యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొ. బి విజయ అన్నారు. శనివారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు .మహిళా హక్కులు మానవ హక్కులని తొలిసారి నినాదించినది సావిత్రిబాయి పూలే నే అని అన్నారు. తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా మహిళల విద్యాభివృద్ధికి చదువుల తల్లి, క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే అని వివరించారు. ఈ సందర్భంగా ఓయు జియోగ్రఫీ సీనియర్ ప్రొ. ఎల్ అశోక్ కుమార్ మాట్లాడుతూ సావిత్రిబాయి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నేటి యువతీ యువకులు, విద్యావాప్తికై కృషి చేయాలని పిలుపునిచ్చారు .ఈ సందర్భంగా తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ అక్తర్ అలీ , ఉస్మానియా యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎం ఏ. హమీద్, ప్రొఫెసర్లు, విద్యావేత్తలు, విద్యార్థులు పాల్గొని ప్రొఫెస,ర్ బి .విజయకు పూలమాల శాలువతో జ్ఞాపికతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# వనస్థలిపురంలో 11వ స్మార్త విద్వత్సభలు

## హాజరైన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః శ్రీ జనార్దన సరస్వతి స్వామి సంస్కృతి ట్రస్ట్ రజతోత్సవములు కార్యక్రమంలో భాగంగా 11వ స్మార్త విద్వత్సభలు వనస్థలిపురంలోని శ్రీశ్రీశ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్నాయి. శనివారం జరిగిన కార్యక్రమంలో ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పాల్గొని స్మార్త సభలు అంటే హిందూ ధర్మంలోని స్మార్త సంప్రదాయానికి సబందించిన సమావేశాలని, వేదాలు, శాస్త్రాలు, తత్వ శాస్త్రం, ముఖ్యంగా అద్వైతం,యోగంపై చర్చించడానికి వేద పారాయణం, వైదిక కర్మలు నిర్వహించడానికి ఏర్పాటు చేయబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్, కార్యదర్శి సత్యనారాయణ, బిఆర్ఎస్ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్, వర్కింగ్ ప్రసిడెంట్ లగ్గోని శ్రీధర్‌గౌడ్, సీనియర్ నాయకులు గుత్తా లక్ష్మణ్‌రెడ్డి, దీపావళి శ్రీ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈస్ట్ ఆనంద్ బాగ్, గౌతమ్ నగర్ డివిజన్లకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎం ఆర్ ఎఫ్ ) చెక్ లను శనివారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పంపిణీ చేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మొత్తం రూ.4,55,000/- మంజూరు కాగా, ఆ మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశామని తెలిపారు.ఇందులో ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కు చెందిన నర్సింగరావు రూ 26,500, అరుణ భవాని రూ33000,కిరణ్ కుమార్ రూ 60000, మనిషా రూ 15000, నవీన్ కుమా ర్ రూ 55500, మనిత రూ./- 45000, గౌతం నగర్ డివిజన్ కుచెందిన యమునారాణి రూ.60000, నతానియల్ రూ.60000, అమృత వర్షిని రూ.1,00,000 మంజూరై నాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్య మకారుడు, మాజీ కార్పొరేటర్ ఏకే మురు గేష్, జెఏసి వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు, మేకల రాముయాదవ్, పాండుయాదవ్, చిన్న యాదవ్, కేబుల్ రమేష్, బైరు అనిల్, మల్లేష్ యాదవ్,సూర్య ప్రకాష్, సంజీవ, శ్రీధర్, జంగ రాజు , వెంకటేష్ నర్సింగ్ రావు, నర్సింగ్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆలోచన వేదిక నగదు అవార్డులు

- ఒక్కో మెరిట్ విద్యార్థికి రు. 5000/-
- ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ కు చెక్కు అందజేత
- ప్రజా ఆలోచన వేదిక మెరిట్ విద్యార్థులను గుర్తిస్తుంది: ఉప్పల అశోక్

కూకట్ పల్లి, మేజర్ న్యూస్: ప్రజా ఆలోచన వేదిక ఆధ్వర్యంలో మెరిట్ విద్యార్థులకు ప్రతి ఏడాది ఇచ్చే నగదును కూకట్ పల్లి ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ కు శనివారం అందజేశారు. సమాజంలో నిస్వార్ధంగా సేవలు అందిస్తున్న ప్రజల ఆలోచన వేదిక ప్రతి ఏడాది పలు సబ్జెక్టుల్లో మెరిట్ సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రు. 5000/- చొప్పున కూకట్ పల్లి, మిర్యాలగూడ ప్రభుత్వ కళాశాలలో తెలుగు, ఇంగ్లీష్, హిందీ సబ్జెక్టుల్లో విద్యార్థులకు అందజేస్తారు. ప్రజా ఆలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల గోపాలరావు కుమారుడు ఉప్పల అశోక్ కూకట్ పల్లి ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చందన కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ఇతర సిబ్బంది శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కథ 40 సంవత్సరాలుగా ప్రజా ఆలోచన వేదిక సమాజంలోని రుగ్మతలను రూపుమాపుతూ కష్టపడి చదివే విద్యార్థులకు ప్రోత్సాహం ఇస్తుందన్నారు.



## కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ

హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : ఆంగ్ల నూతన సంవత్సరం 2026 సందర్భంగా మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ను ఆయన నివాసంలో డివిజన్ పరిధిలోని నాగార్జున ఎనక్లేవ్ కాలనీ,హెచ్‌ఎంటి కాలనీ, ముజఫర్ అహ్మద్ నగర్, న్యూ కాలనీ, శ్రీల గార్డెన్ కాలనీల వాసులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలందరూ గత సంవత్సరాన్ని స్మరించుకుంటూ నూతన సంవత్సరంలోకి అడిగిడుతూ ఈ నూతన సంవత్సరం ఆశలు, ఆశయాలు విజయాలు చేకూరి, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ కోరారు.



## ఎమ్మెల్యే గాంధీకి శుభాకాంక్షలు



మాదాపూర్,మేజర్ న్యూస్ : ఆంగ్ల నూతన సంవత్సరం 2026 సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ని వివేకానంద నగర్ లోని ఆయన నివాసంలో మాదాపూర్ డివిజన్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ కాలనీ అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రజలందరూ గత సంవత్సరాన్ని స్మరించుకుంటూ నూతన సంవత్సరంలోకి అడిగిడుతూ ఈ నూతన సంవత్సరం ఆశలు, ఆశయాలు విజయాలు చేకూరి, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరారు.

## విద్యార్థులకు టై, బెల్ట్ పంపిణీ



హయత్ నగర్, మేజర్ న్యూస్: కుంట్లూరు ప్రాథమిక పాఠశాలలో చామా రవీందర్ రెడ్డి (సీఎన్‌ఆర్ క్రికెట్ గ్రౌండ్స్ )సహకారంతో టై, బెల్ట్ పాఠశాలలోని శనివారం విద్యార్థినీ విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమానికి హయత్నగర్ సీఐ నాగరాజు గౌడ్, ఎస్ఐ వెంకట్ రెడ్డి, సంతోష్ కుమార్ ముఖ్య అతిథుగా హాజరై అందజేశారు



సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్‌ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# కార్పొరేటర్లది స్టడీటూర్ కాదు, విహార యాత్ర

## మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి



చందానగర్,మేజర్ న్యూస్ : స్టడీ టూర్ పేరుతో కోట్లాది రూపాయల ప్రజల సొమ్ముతో జిహెచ్ఎంసీ కార్పొరేటర్లు విహార యాత్ర చేయనున్నారని, దీన్ని తాము ఖండిస్తున్నామని మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి అన్నారు. రోడ్లు, డ్రైనేజీలు లేక ప్రజలు ఇబ్బంది పడుతుంటే ప్రజలు పన్నుల రూపంలో చెల్లించిన డబ్బుతో విహార యాత్రలు ఎలా చేస్తారని ప్రశ్నించారు. 30 రోజులు పదవీ కాలం ఉండగా ఇప్పుడు స్టడీ టూర్ ఎందుకని, దాని వలన ఉపయోగం ఏమిటనిఅన్నారు. ఇది స్టడీ టూర్ కాదు, కోట్లాది రూపాయల ప్రజల సొమ్మును దుబారా చేస్తూ చేసే విహార యాత్ర అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇలాంటి దుబారా ఖర్చు అనుమతించలేదని తెలిపారు. జిహెచ్ఎంసీ కార్పొరేటర్ల పదవీ కాలం 10 ఫిబ్రవరి 2026 నాడు ముగుస్తుందని, వారు స్టడీ టూర్ కువెళ్లి వచ్చేవరకు వారి పదవీ విరమణ అవుతుందని, మరి అలాంటి అప్పుడు స్టడీ చేసి వచ్చి ప్రజా సమస్యలను ఎలా తీరుస్తారని ప్రశ్నించారు ? ఇది కేవలం పదవీ కాలం ముగుస్తుందని స్టడీ టూర్ పేరుతో విహార యాత్రలకు వెళ్లి రావడమే అని అన్నారు. ప్రజలు దీన్ని గమనిస్తున్నారని, ప్రజలు పన్నుల రూపంలో చెల్లిస్తున్న డబ్బు తో విహార యాత్రలు చేస్తూ, రోడ్లు, డ్రైనేజీ లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న సమయంలో కార్పొరేటర్లు విహార యాత్రకు సిద్ధం అవడాన్ని శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ తరపున ఖండిస్తున్నామని అన్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి దేవికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రత్యేక పూజలు




శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్పలో గల శ్రీ శ్రీ శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో పుష్య పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ గుప్త దంపతులు నిర్వహించిన సత్యనారాయణ స్వామి వ్రతం లో శేరిలింగంపల్లి కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మా శెట్టి గంగయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ, వాసవి మాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాశెట్టి ప్రభాకర్ గుప్తా, వార్డు మెంబర్ శ్రీకళ, పుల్లా కుమార్ గుప్తా, కె. వీరేష్ గుప్తా, నరేష్ గుప్తా, దారం రమేష్ గుప్తా, ఎన్. శ్రీనివాస్ గుప్తా, ఎం. సంతోష్ కుమార్ గుప్తా, కె. ప్రవీణ్ కుమార్ గుప్తా, కె. వెంకటేష్ గుప్తా, పి. సుమంత్ కుమార్ గుప్తా, ఎం. లక్ష్మణ్ గుప్తా ఆర్యవైశ్య సంఘం పాపిరెడ్డి కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



చందానగర్,మేజర్ న్యూస్ : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో హఫీజ్ పెట్ లో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షుడు కొమిరిశెట్టి సాయిబాబా, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడి బోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ పరిశుభ్రత,ఆరోగ్యం, అలంకరణ మేళవింపే ముగ్గులు అని అన్నారు.ఈ పోటీల వలన మహిళలకు ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది.పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి,సంప్రదాయాలు నానాటికీ నుమరుగవుతున్నాయని అన్నారు.ఈ పోటీలలో 75 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాళ్ళు, విజయలక్ష్మి, సుశీల, నాగలక్ష్మి, సత్యవాణి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు రవి, విజయేందర్ రెడ్డి, బాలరాజు, వెంకటేశ్వర్లు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి, శివరామకృష్ణ, శివరామిరెడ్డి, పాలెం శ్రీను,ఎం,ఎస్. రావు తదితరులు పాల్గొన్నారు.

## పురానాపూల్ చౌరస్తావద్ద మంగళ్‌హాట్ పోలీసుల తరపున సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎం. మహేష్ ఆధ్వర్యంలో శనివారం పురానాపూల్ చౌరస్తావద్ద సైబర్ నేరాలపై స్థానిక ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. జి.చంద్రమోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో సైబర్ నేరగాళ్ళ మోసాలు పెరిగిపోతుండడంతో,ప్రజలు వారిబారిన పడకుండా ఉండేందుకుగాను నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ ఆదేశాలమేరకు మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేకంగా సైబర్ నేరాలపై స్థానిక ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి, వారిని అప్రమత్తం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. గోషామహల్ డివిజన్ ఏ.సి.పి. సుదర్శన్ ప్రసంగిస్తూ ప్రజలు అధిక ఆశకుపోయి,సైబర్ నేరగాళ్ళ ఉచ్చులోపడి నిండా మోసపోతున్నారని,సైబర్ నేరగాళ్ళపట్ల అప్రమత్తంగా ఉండాలని, నకిలీ ఆన్‌లైన్ వెబ్‌సైట్లు వంటి ప్రకటనలను అసలైన ప్రభుత్వ ప్రకటనలు సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను నిండా మోసగిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి ఇన్‌స్పెక్టర్ ఎం. మహేష్ అధ్యక్షతన వహించి ప్రసంగిస్తూ, మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో స్థానిక ప్రజలు సైబర్ నేరగాళ్ళ ఉచ్చులో పడకుండా,స్థానిక బస్తీల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమాలను చేపట్టి వారిని జాగృతం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఎస్.ఐ. వినోద్,ఎస్.ఐ. తోట అనూషతోపాటు సంఘ సేవకులు సంజుకుమార్,మైత్రి కమిటీ ప్రతినిధి ఠాకూర్ సురేందర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా ఎస్.ఐ. తోట అనూషను ఎస్. ఆశా ప్రత్యేకంగా శాలువాకప్పి ఘనంగా సత్కరించి, నూతన సంవత్సర శుభకాంక్షలు తెలియజేశారు.



## సావిత్రిబాయి పూలేకు నివాళులర్పించిన మాస్

### పాల్గొన్న అధ్యక్షుడు కటకం నరసింహారావు




హైదరాబాద్, మేజర్ న్యూస్: మన ఆలోచన సాధన సమితి మాస్ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలె 195వ జయంతి సందర్భంగా శనివారం ఉదయం అరుణోదయ నగర్ కాలనీ, నాగోల్ కేంద్ర కార్యాలయంలో మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలె చిత్ర పటానికి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించి, వారి యొక్క సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నేరెళ్ల దేవేందర్, పెద్దవూర బ్రహ్మయ్య,కొంపోజు నరహరి చారి, మారోజు రాజు చారి, మారగోని సత్యనారాయణ గౌడ్, దబిడబోయిన భరద్వాజ్, వడ్డేపల్లి దశరథ్ సాగర్, నిమ్మల సత్యం, మంగిలిపల్లి శంకర్ గంగపుత్ర, సామ పృధ్వీరాజ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సారెడ్డి భూపతి రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు





దుండిగల్ మేజర్ న్యూస్ : భూపతి రెడ్డి కార్యాలయంలో పలువురు నాయకులు నూతన సంవత్సరం సందర్భంగా శనివారం మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డిని కలిసి, శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కుత్బుల్లాపూర్ యువ నాయకులు నర్సారెడ్డి తేజ రెడ్డి, సీనియర్ నాయకులు శ్యామ్ గౌడ్, ముత్యం రెడ్డి, ఎన్ఎంసి మాజీ కార్పొరేటర్ దివాకర్, జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ బత్తుల చిరంజీవి, ఆంజనేయ వర్మ, భాస్కర చారి, సురేందర్, సుబ్బు మరియు దివాకర్ మిత్రమండలి, దినేష్, శ్రీనివాస్, అశోక్ రెడ్డి, పాల్, రోషన్, చెవిటి శ్రీనివాస్, సిరిగళ్ళ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆరాంఘర్‌లోని శ్రీహనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జోనల్ కమిషనర్ కె. చంద్రకళ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జిహెచ్ఎంసి శంషాబాద్ జోనల్ కమీషనర్‌గా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఖానాపూర్ చంద్రకళ శనివారం ఆరాంఘర్‌లోని ప్రముఖ దేవాలయం అయిన హనుమాన్ దేవాలయంను ఆమె సందర్శించి,స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి పండిత్ గణేష్ జోషి ప్రత్యేకంగా జోనల్ కమీషనర్ కె. చంద్రకళను ఆశీర్వదించి,తీర్థ,ప్రసాదాలను అందజేసి,శాలువాకప్పి ఘనంగా సత్కరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



కొండాపూర్,మేజర్ న్యూస్ : రానున్న సంక్రాంతి పండుగ సందర్భంగా మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చందానగర్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ స్టేడియం ప్రాంగణంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 108 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిరియాల ప్రీతం మాట్లాడుతూ మహిళలు మన సాంప్రదాయ కళలకు ప్రాణమని,ముగ్గుల ద్వారా మన సంస్కృతి ప్రతిబింబిస్తుందని తెలిపారు. విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమెకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ



కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ , శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ , చందానగర్ కార్పొరేటర్ రఘునాథ్ రెడ్డి ,మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు, రఘునందన్ రెడ్డి, సునీత ప్రభాకర్ రెడ్డి, ఊరేటి వెంకట్రావు, అంతిరెడ్డి, సౌందర్య రాజన్, శ్రీహరి, అయాజ్ ఖాన్, మూర్తి,విష్ణుమూర్తి, శాంతా పార్వతి,సంగీత, రజని, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమమే లక్ష్యం





హయత్ నగర్, మేజర్ న్యూస్: ప్రజా సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన డివిజన్ పరిధిలోని పద్మావతి కాలనీలో పెండింగ్ అభివృద్ధి పనులను కాలనీవాసులని అడిగి తుకున్నారు. మిగిలిన పనులను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు అమర్నాథ్ గౌడ్, కాలనీ సంక్షేమ సంఘం సభ్య భూపాల్ రెడ్డి, చంద్రశేఖర్, బిజెపి నాయకు ఎర్ర శ్రీకాంత్, కాలనీవాసు తదితరు పాల్గొన్నారు.

## సిఎం రిలీ ఫండ్ ద్వారా 45 వేలు చెక్కు అందజేత



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : జూబ్లిహిల్స్ నియోజకవర్గం, బోరబండ డివిజన్, ఎస్ఆర్‌టి నగర్‌కు చెందిన కాశీ భాయ్ అనారోగ్యంతో బాదపడుతుంటే ఆమెకు మెరుగైన చికిత్సకోసం హాస్పటల్‌లో జాయిన్ చేయడం జరిగింది. ఆమెకు చికిత్సనిమిత్తం సిఎం రిలీఫండ్ అప్లై చేయడం జరిగింది. రూ. 45 వేల రూపాయల చెక్కుకు జూబ్లిహిల్స్ నియోజకవర్గం అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ చేతుల మీదుగా శంకర్ కోడలు సంగీతకు చెక్కును అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు పవనం శివ శంకర్ మాల (బొట్టు శివ) జావిద్ పాషా, కె నారాయణ రెడ్డి, అజయ్, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ప్రసాదలకు పబ్లిక్ యాక్షన్

కొంపల్లి మేజర్ న్యూస్ : శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం జగద్గిరిగుట్ట స్వామి 55 బ్రహ్మోత్సవములు తేది 22.01.2026 నుండి తేదీ. 24.01.2026 వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు కార్యనిర్వహణాధికారి జై.కృష్ణమాచార్యులు శనివారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. జాతరకు లడ్డు, పులిహోర ప్రసాదం, కొబ్బరి చిప్పలు పోగు చేయుట, దేవాలయమునకు లైటింగ్ డెకరేషన్ నిమిత్తము తేదీ 05.01.2026 రోజున 11.00 గంటలకు దేవాలయ మంటపంలో పబ్లిక్ యాక్షన్ నిర్వహించనున్నారు. ఇతర విషయంలో దేవాలయంలో సంప్రదించగలరని కోరారు.

## సావిత్రిబాయి పూలే ఆశయాలను సాదిద్దాం

### -వివిధ సంఘాల సభ్యులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 3) ః సావిత్రిబాయి పూలే ఆశయాలను సాదిద్దామని వివిధ సంఘాల సభ్యులు తెలిపారు. సావిత్రి బాయి పూలే 195వ జయంతి సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వివిధ సంఘాల సభ్యులు మాట్లాడుతూ.... భారతదేశపు తొలి ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త, రచయిత్రి, అంటరాని ప్రజలకు విద్యనందించిన మహానీయురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. సమాజంలోని అంటరానితనానికి, అణచివేతకు, దోపిడికి గురైన ప్రజలకు ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యనందించారన్నారు. వెనుకబడిన, అంటరాని ప్రజల విద్యనందించడం కోసం ఎన్నో త్యాగాలు, పోరాటాలు చేశారన్నారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్, సమతా సైనిక్‌దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేష్, జిల్లా అధ్యక్షులు రామస్వామి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రాంచందర్, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బేగరి ప్రభాకర్, మాజీ మండల అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, న్యాయవాధులు తెలుగు శ్రీనివాస్,చొక్కంపేట రవీందర్, నాయకులు ఖాలీం, బురాన్ నరేష్, బాల్‌రెడ్డి, గజ్జెల యాదయ్య, కావలి గణేష్, పోతురాజ్ నవీన్, బురాన్ సురేష్, నరేష్, మహేష్, తరుణ్, సున్నపు నర్సింలు, బన్ని, సురేందర్ తదితరులు ఉన్నారు.

## నారాయణ స్కూల్‌లో మాస్టర్ చెఫ్ కార్యక్రమం...

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ ( జనవరి 03 ):పట్టణంలోని నారాయణ స్కూల్‌లో మాస్టర్ చెఫ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా పాఠశాల విద్యార్థులు పలు రకాల తినుబండారాలను స్వీట్స్, వాల్ నట్స్, కేక్ వంటి అనేక రకాల పదార్థాలను తయారు చేసి స్టాల్స్‌లో ప్రదర్శించగా తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు తిను పదార్థాలను కొనుగోలు చేసి రుచి చేశారు. పాఠశాల ఏజీఎం వెంకట్‌రెడ్డి, ప్రిన్సిపల్ మాధవి, ఏఓ శ్రీధర్, వైస్ ప్రిన్సిపల్ సంధ్య తదితరులు మాస్టర్ చెఫ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన పదార్థాలను తీసుకోవాలని, జంక్ ఫుడ్ జోలికి పోవద్దు అని పోషకాలతో కూడిన ఆహారపు అలవాట్లు మన జీవన శైలిని మెరుగుపరుస్తాయని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయ బృధం పాల్గొన్నారు.

## మహిళా విద్యా విప్లవానికి ప్రతీక సావిత్రిబాయి పూలే

### జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలాని




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మహిళా విద్యా విప్లవానికి ప్రతీక సావిత్రిబాయి పూలేఅని, జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలాని అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో విద్యా శాఖ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకుని ఉమెన్స్ టీచర్స్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారితోకల్సి పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఉపాధ్యాయురాలిగా కాకుండా కవయిత్రి,సామాజిక సేవకురాలిగా ఆమె అందించిన సేవలు ఎంతో వెలకట్టలేనివన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకోవడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన మహిళా ఉపాధ్యాయులకు సావిత్రిబాయి పూలే అవార్డులను ముఖ్య అతిథులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జీ డి.ఈ.ఓ. ఉషారాణి, డిప్యూటీ ఈ.ఓ.లు, డిప్యూటీ ఐ.ఓస్.లు,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర నిషేధ , ఎక్సైజ్ ఎక్సిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు నూతన సంవత్సరం సందర్భంగా అధికారులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నిషేధ, ఎక్సైజ్ శాఖ మంత్రి, తెలంగాణ రాష్ట్రం జుపల్లి కృష్ణ రావు, ప్రధాన కార్యదర్శి, ఎక్సైజ్ రెవెన్యూ- రఘునందన్ రావు, కమిషనర్, నిషేధ, ఎక్సైజ్, తెలంగాణ రాష్ట్రం, హరికిరణ్ ఐ.ఏ.ఎస్, అదనపు కమిషనర్ నిషేధ, ఎక్సైజ్, తెలంగాణ, యాసీన్ ఖురేషి, గౌరవనీయులు జాయింట్ కమిషనర్, నిషేధ ఎక్సైజ్ శాఖ, తెలంగాణ రాష్ట్రం సురేష్ రాథోడ్ లను కలిసి బొకేలను అందజేసి తమ గౌరవాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఎక్సిక్యూటివ్ కమిటీ సభ్యులు అధ్యక్షులు సుర కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి కె. చిరంజీవి, ఖజానాధికారి భాస్కర్ రావు , అసోసియేట్ అధ్యక్షులు ఎం. శేఖర్, ఉపాధ్యక్షులు మల్లయ్య, జాయింట్ సెక్రటరీ పి. వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈ. శ్రవణ్ కుమార్, జోనల్ సెక్రటరీ దీపిక , ఈసీ సభ్యులు సౌజన్య, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఏనర్జీ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి నవీన్ మిట్టల్‌కు గోమాత జ్ఞాపికను అందజేసిన లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ప్రతినిధులు



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః రాష్ట్ర ఏనర్జీ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి నవీన్ మిట్టల్‌ను, శనివారం ఆయన కార్యాలయంలో లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్,ట్రస్టీ రిధేష్ జాగిర్దార్,సభ్యులు ప్రేమ్‌చంద్ మునోత్‌లు పత్యేకంగాకల్సి ఆయనకు గో మాత జ్ఞాపికను అందజేసి నూతన సంవత్సర శుభకాంక్షలు తెలియజేశారు.